
సాక్షి ఒడిశా

గురువారం । 6 । జూన్ । 2024



శ్రీమందిరం ఆదాయం లెక్కింపు

భువనేశ్వర్: పూరీ జగన్నాథాలయం హుండీలో భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆదాయాన్ని పాలకవర్గం బుధవారం లెక్కించారు. ఇందులో నగదు రూ.3,15,456లు, బంగారం 200 మిల్లీగ్రాములు, వెండి 33 గ్రాముల 250 మిల్లీగ్రాములు వచ్చాయని అధికారులు తెలిపారు.



పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని వక్తలు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు.

- 8లో



దోపిడీ కేసులో నిందితుల అరెస్టు

ఇటీవల జరిగిన పలు దోపిడీ కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను శిఖాల్ పోలీసులు అరెస్టు చేశారు.

- 8లో

24 ఏళ్లు.. 89 రోజులు



ఒక శకం ముగిసింది

- సీఎం కార్యాలయం నుంచి నవీన్ పట్నాయక్ నిష్క్రమణ
- ఒడిశాలో రాజకీయాల్లో పెనుమార్పులు మొదలు

భువనేశ్వర్: సార్వత్రిక ఎన్నికల్లో దిగ్భ్రాంతికరమైన పరాజయం తర్వాత ఒడిశాలో బుధవారం ఓ శకం ముగిసింది. 24 ఏళ్ల 89 రోజులు ముఖ్యమంత్రి పాలనకు తెరపడింది. ఈ ఓటమి భారత దేశంలోనే అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నవీన్ కలలను తుడిచివేయడంతో బిజూ జనతా దళ్ భవిష్యత్తును అగమ్యగోచరం చేసింది. ఆయన నేతృత్వంలో ఐదు పర్యాయాలలో బీజేడీ ప్రభుత్వం ప్రజలను ముందంజలో ఉంచి ఉన్నత రాజకీయాల శకం ఆవిష్కరణకు నాంది పలికింది. పేదల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు నవీన్ పాలనలో మైలురాళ్లుగా మిగిలిపోయాయి. సగటు మనిషిని సాధికార బాటలో నడిపించే మార్గదర్శిగా ఆయన మిగిలిపోయారు. రూ.1కే కిలో బియ్యం వంటి సాధారణ సంక్షేమ పథకంతో అన్ని వర్గాల రైతాంగం సంక్షేమానికి బహుదూర దృష్టితో రైతుల కోసం కాలియా (కృషక్ సహాయం జీవనోపాధి మరియు ఆదాయ వృద్ధి) పథకం, అందరికీ ఆరోగ్యం నినాదంతో బిజు స్వాస్థ్య కళ్యాణ్ యోజన (బీఎస్‌కేవై), లక్ష్మీ బస్ సర్వీస్, రాష్ట్ర వ్యాప్తంగా అత్యున్నత స్థాయి రహదారుల నిర్మాణం వంటి కార్యకలాపాలతో మిషన్ శక్తి సంకల్పంతో మహిళల ఆర్థిక, రాజకీయ సాధికారత, రాష్ట్రంలో ఏడు మిలియన్ల మంది మహిళలను ఒక తాటిపై నడిపించేందుకు ముందంజ వేసిన మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతమైన విజయ సోపానంగా నిలిచిపోతుంది.

మిత భాషి.. కార్య సాధకుడు

రాజకీయాల్లో అవగాహన అనేది కీలకమని ప్రబోధించిన తత్వవేత్త. అత్యంత మిత భాషి. నిశ్చలమైన దృక్పథంతో నిర్ధారిత కాల పరిమితిలో వాస్తవ కార్యాచరణ దక్షత చాటుకున్న అరుదైన నాయకుడు. దైనందిన పాలనలో వాస్తవాలు, రోజువారీ అనుభవం ఆధారంగా ప్రజల్లో ఒకడిగా కదిలాడే వ్యక్తిగా సమయోచిత కార్యాచరణతో సత్వర ప్రయోజనాలు అక్కరకు తీసుకువచ్చి దాదాపు రెండున్నర దశాబ్దాలు సుదీర్ఘ ప్రజా పాలన అందజేసి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పదిలపరచుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా విధానాలు ప్రజల సామర్థ్యాలను పెంపొందించడానికి, వారి చట్టబద్ధమైన హక్కులతో సాధికారిత కల్పించే రూపకల్పన నవీన్ పట్నాయక్ పాలనలో సుస్పష్టంగా తారసపడుతుంది. ఈ దిశలో మహిళా సాధికారతకు ఆయన చేపట్టిన సంస్కరణలు వెలకట్టలేనివి. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళకు కనీసం మూడింట ఒక వంతు ప్రాతినిధ్యం కల్పించడం అనివార్యంగా శాసించారు. ఈ నేపథ్యంలో పంచాయతీల్లో 50 శాతం, భారత పార్లమెంటుకు మూడింట ఒక వంతు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించిన ఉన్నత శ్రేణి నాయకుడు నవీన్. ఈ దృక్పథం జాతీయ స్థాయిలో పలు రాజకీయ పక్షాలు, ప్రముఖ నాయకుల్ని చలింపజేసింది.

అహింస నినాదం..

అహింసావాదంతో జాతికి వన్నె తెచ్చిన జాతిపిత మహాత్మ గాంధీ నినాదం భారత రాజ్యాంగంలో నిర్వచనంగా చోటు చేసుకోవాలని సంకల్పించిన ఏకైక నాయకుడుగా నిలిచారు. మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికలో అహింసను చేర్చాలని, అలా చేయడం ద్వారా దేశం మహాత్మా గాంధీకి నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు.

విపత్తుపై విజేత..

ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే కాకుండా తుపాను, వరదలు, కరువు కాటకాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, రైలు దుర్ఘటనలు వంటి మానవ కృత్యాల వైఫల్యాలతో ఆకస్మాతుగా తలెత్తే ఆకస్మిక విపత్తుల్ని అవలీలగా నిర్వహించి కనురెప్ప పాటులో పునరుద్ధరణ, పునర్నిర్మాణ కార్యకలాపాలతో బతుకుపై ఆశ కోల్పోయిన బాధిత వర్గానికి ఆపద్బాంధవుడుగా నిలిచారు. విపత్తు నిర్వహణలో రాష్ట్రం యునెస్కో వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు గుర్తించి ప్రశంసించడం విశేషం. శూన్య ప్రాణ హాని నినాదం విపత్తు నిర్వహణ మూలమంత్రంగా అనుబంధ యంత్రాంగం అలవరచుకోగలిగింది.

గెలుపు కష్టం కాదు..

ఎన్నికలలో గెలవడం కంటే ప్రజలకు సమర్థవంతమైన పాలన అందజేయడం అత్యంత క్లిష్టం. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి రాష్ట్ర యంత్రాంగాన్ని సమయ స్ఫూర్తితో స్పందింప జేయడం సమర్థవంతమైన పాలనకు నిదర్శనం. కష్టాల కన్నీళ్లతో తడిచిన ఒడిశా ఆధునిక భారతదేశం పురోగతికి మార్గదర్శి కావాలనే ఆయన దృఢ సంకల్పం అనిర్వచనీయం. 1999 నాటి పెను తుపాను (సూపర్ సైక్లోన్) పొరుగు రాష్ట్రం దయదాక్షిణ్యాలతో మేలుకుని దాదాపు నెల రోజుల తర్వాత రాష్ట్రం వెలుగు చూసింది. ఈ చేదు అనుభవంతో చలించిన ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేడు విపత్తు నిర్వహణలో ప్రపంచ దిక్సూచిగా రాష్ట్రం వెలుగొందుతుంది.

ప్రజలకు చేరువ..

పాలన పగ్గాలు చేపట్టేందుకు కాదు ఎన్నికలలో విజయం.. మార్పు, పరివర్తన దృక్పథంతో పాలన చేపడితే ప్రజలకు చేరువై నిజమైన ప్రజాస్వామ్య పాలకులుగా చరిత్రలో మిగిలిపోయే నాయకులు అవుతారని ఆదర్శ ముఖ్యమంత్రి అవార్డు అందుకున్న సందర్భంగా జాతికి పిలుపునిచ్చారు. ఈ కోవకు చెందిన వారిలో జాతిపిత మహాత్మా గాంధీ, దివంగత ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ వంటి మహా నాయకుల తరహాలో నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రజలను ముందంజలో ఉంచి కొనసాగించే పాలన రాజకీయ యాత్రగా కాకుండా ఆధ్యాత్మిక అనుభవంగా అద్భుత సంతృప్తిని మిగుల్చుతుందని వర్ధమాన నాయకుల్ని ఉద్దేశించి ప్రబోధించిన మహానేత నవీన్ పట్నాయక్ ప్రజా తీర్పుతో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నిష్క్రమించారు.

అసెంబ్లీ విజేతలు వీరే

భువనేశ్వర్: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. బీజేపీ, బీజేడీ, కాంగ్రెస్ తదితర పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. చివరికి భారతీయ జనతా పార్టీయే అధిక సంఖ్యలో సీట్లు సాధించడంతో రాష్ట్రంలో అధికారం చేపట్టనుంది.

నియోజకవర్గం	విజేత(పార్టీ)	ప్రత్యర్థి(పార్టీ)	ఆధిక్యత
హింజిలి	నవీన్ పట్నాయక్(బీజేడీ)	శిశిర్ కుమార్ మిశ్రా(బీజేపీ)	4,649
కంటాబంజి	లక్ష్మణ్ బాగ్(బీజేపీ)	నవీన్ పట్నాయక్(బీజేడీ)	16,321
జట్నీ	బిభూతి భూషణ్ బల్వంత్రాయ్(బీజేడీ)	బిశ్వరంజన్ బొడొజెనా(బీజేపీ)	25,167
ఏక్రామ భువనేశ్వర్	బాబూ సింఘ్ (బీజేపీ)	అశోక్ చంద్ర పండా (బీజేడీ)	5,005
	సుశాంత కుమార్ రౌత్ (బీజేడీ)	ప్రియదర్శి మిశ్రా (బీజేపీ)	11,343
రౌర్కెలా	శారదా ప్రసాద్ నాయక్ (బీజేడీ)	దిలీప్ కుమార్ రాయ్ (బీజేపీ)	3,552
ఝార్సుగుడ	టొంకొధొరొ త్రిపాఠి (బీజేపీ)	దీపాలి దాస్ (బీజేడీ)	1,333
బర్‌గడ్	అశ్విని కుమార్ షడంగి(బీజేపీ)	దేబేష్ ఆచార్య (బీజేడీ)	4,772
టిట్లాగడ్	నబీన్ కుమార్ జైన్ (బీజేపీ)	టుకుని సాహు (బీజేడీ)	17,399
భద్రక్	సీతాంశు శేఖర్ మహాపాత్రొ (బీజేపీ)	ప్రఫుల్ల సామల్ (బీజేడీ)	16,068
ఖండపడా	దుష్మంత కుమార్ స్వంయి (బీజేపీ)	సాబిత్రి ప్రధాన్ (బీజేడీ)	7,343
మల్కన్‌గిరి	నరసింగ మడకామి (బీజేపీ)	మాల మాఢి (కాంగ్రెసు)	14,890
అట్టాబిరా	నిహార్ రంజన్ మహానంద్ (బీజేపీ)	స్నేహాంగిని చురియా (బీజేడీ)	28,910
బింఝార్‌పూర్	ప్రమీలా మల్లిక్ (బీజేడీ)	బబిత మల్లిక్ (బీజేపీ)	2,856
ఘసిపురా	బద్రి నారాయణ పాత్రొ (బీజేడీ)	సౌమ్య రంజన్ పట్నాయక్ (స్వతంత్ర)	13,811
బంకి	దేవీ రంజన్ త్రిపాఠి (బీజేడీ)	తుషార్ కాంత చక్రవర్తి (బీజేపీ)	17,026
ఖుర్దా	ప్రశాంత కుమార్ జగదేవ్ (బీజేపీ)	రాజేంద్ర కుమార్ సాహు (బీజేడీ)	8,598
చిలికా	పృథ్విరాజ్ హరిచందన్ (బీజేపీ)	రఘునాథ సాహు (బీజేడీ)	4,566
చిత్రకొండ	మంగు ఖిల్లా (కాంగ్రెసు)	డంబురు సిసా (బీజేపీ)	9,159
సంబలపూర్	జయనారాయణ మిశ్రా (బీజేపీ)	రోహిత్ పూజారి (బీజేడీ)	4,105
రైరఖోల్	ప్రసన్న ఆచార్య (బీజేడీ)	దేబేంద్ర మహాపాత్రొ (బీజేపీ)	4,960
బరాబటి కటక్	సోఫియా ఫిరదౌస్ (కాంగ్రెసు)	పూర్ణచంద్ర మమాపాత్రొ (బీజేపీ)	8,001
బ్రహ్మగిరి	ఉపాసన మహాపాత్రొ (బీజేపీ)	ఉమాకాంత సామంత్రాయ్ (బీజేడీ)	9,830
డాబుగాంవ్	మనోహర్ రంధారి (బీజేడీ)	లిపికా మాఝి (కాంగ్రెసు)	21,455
బాలాసోర్	మానస కుమార్ దత్త (బీజేపీ)	స్వరూప్ కుమార్ దాస్ (బీజేడీ)	28,626
ఆనందపూర్	అభిమన్యు సెఠి (బీజేడీ)	జయదేవ్ జెనా (కాంగ్రెసు)	10,966
అంగుల్	ప్రతాప్ చంద్ర ప్రధాన్ (బీజేపీ)	సంజుక్తా సింఘ్ (బీజేడీ)	17,433
అసికా	సరోజ్ కుమార్ పాఢి (బీజేపీ)	మంజుల స్వంయి (బీజేడీ)	8,059
అఠాగొడొ	రణేంద్ర ప్రతాప్ స్వంయి (బీజేడీ)	అభయ కుమార్ బారిక్ (బీజేపీ)	3,584
అఠొమల్లిక్	నలినీకాంత ప్రధాన్ (బీజేడీ)	సంజీబ్ కుమార్ సాహు (బీజేపీ)	16,153
ఔల్	ప్రతాప్ కేశరి దేవ్ (బీజేడీ)	దేబస్మిత శర్మ (కాంగ్రెసు)	19,628
బొడొసాహి	సంతాన్ బిజులి (బీజేపీ)	అనసూయ పాత్రొ (బీజేడీ)	37,387
బలిగూడ	చక్రమణి కంఝర్ (బీజేడీ)	ఉపేంద్ర ప్రధాన్ (కాంగ్రెసు)	1,671
బలికుద ఎరసమా	శారదా ప్రసన్న జెనా (బీజేడీ)	సత్య సారథి మహంతి (బీజేపీ)	25,959
బంగిరిపొషి	సంజలి ముర్ము (బీజేపీ)	రంజిత మరాండి (బీజేడీ)	34,476
బొడొచొణా	అమర కుమార్ నాయక్ (బీజేపీ)	వర్ష ప్రియదర్శిని (బీజేడీ)	6,310
బొడొంబా	బిజయ కుమార్ దాల్‌బెహరా (స్వతంత్ర)	దేబీ ప్రసాద్ మిశ్రా (బీజేడీ)	23,479
బౌరి	బిశ్వ రంజన్ మల్లిక్ (బీజేడీ)	ఉమేష్ చంద్ర జెనా (బీజేపీ)	51,465
బరిపద	ప్రకాష్ సొరేన్ (బీజేపీ)	సునంద మరాండి (బీజేడీ)	29,118
బొస్తా	సుబాషిణి జెనా (బీజేడీ)	బిజేన్ నాయక్ (కాంగ్రెసు)	20,377
బాసుదేవ్ పూర్	అశోక్ కుమార్ దాస్ (కాంగ్రెసు)	బిష్ణుబ్రొతొ రౌత్రాయ్ (బీజేడీ)	631
బెగుణియా	ప్రదీప్ కుమార్ సాహు (బీజేడీ)	ప్రకాష్ చంద్ర బిజులి (బీజేపీ)	47,814
బరంపురం	కె. అనిల్ కుమార్ (బీజేపీ)	డాక్టరు రమేష్ చంద్ర చౌ పట్నాయక్ (బీజేడీ)	18,709
భొండారిపొఖొరి	సంజీబ్ కుమార్ మల్లిక్ (బీజేడీ)	నిరంజన్ పట్నాయక్ (కాంగ్రెసు)	1,551
భంజనగర్	ప్రద్యుమ్న కుమార్ నాయక్ (బీజేపీ)	బిక్రమ కేశరి అరూఖ్ (బీజేడీ)	16,324
భట్లీ	ఇరాశిష్ ఆచార్య (బీజేపీ)	సుశాంత సింగ్ (బీజేడీ)	27,892
భవానిపట్న	సాగర్ చరణ్ దాస్ (కాంగ్రెసు)	ప్రదీప్ కుమార్ నాయక్ (బీజేపీ)	13,741
భొగొరాయ్	గౌతమ్ బుద్ధ దాస్ (బీజేడీ)	సత్య శిబ దాస్ (కాంగ్రెసు)	6,564
బీరమిత్రపూర్	రోహిత్ జోసెఫ్ టిర్కి (బీజేడీ)	శంకర్ ఓరాం (బీజేపీ)	6,884
బీరమహరాజ్‌పూర్	రఘునాథ జగదల (బీజేపీ)	పద్మనాభ బెహరా (బీజేడీ)	21,946
బిసంకటక్	నీలమాధబ్ హికాకా (కాంగ్రెసు)	జగన్నాథ సరకా (బీజేడీ)	9,403
బొలంగీరు	కలికేష్ నారాయణ సింగ్‌దేవ్ (బీజేడీ)	సమరేంద్ర మిశ్రా (కాంగ్రెసు)	13,409
బొణాయి	లక్ష్మణ్ ముండా (సీపీఐ - ఎమ్)	భీమ్ సేన్ చౌదరి (బీజేడీ)	23,439
బౌధ్	సరోజ్ కుమార్ ప్రధాన్ (బీజేపీ)	ప్రదీప్ కుమార్ ఆమత్ (బీజేడీ)	2,765
బ్రజ్‌రాజ్ నగర్	సురేష్ పూజారి (బీజేపీ)	అలకా మహంతి (బీజేడీ)	26,789
చంపువా	సనాతన్ మహాకుడు (బీజేడీ)	మురళీ మనోహర శర్మ (బీజేపీ)	39,994
చాంద్‌బాలి	బ్యోమకేశ రాయ్ (బీజేడీ)	మన్మోహన్ సామల్ (బీజేపీ)	1,916
ఛత్రపురం	కృష్ణ చంద్ర నాయక్ (బీజేపీ)	సుబాష్ చంద్ర బెహరా (బీజేడీ)	11,438
ఛెండీపొదా	అగస్తి బెహరా (బీజేపీ)	సుశాంత కుమార్ బెహరా (బీజేడీ)	15,063
చికిటి	మనోరంజన్ ద్యాన్ సామంత్రా (బీజేపీ)	చిన్మయానంద శ్రీరూప్ దేబ్ (బీజేడీ)	6,522
చౌద్వార్ కటక్	సౌవిక్ బిశ్వాల్ (బీజేడీ)	నయన కిషోర్ మహంతి (బీజేపీ)	17,816
కటక్ సదర్	ప్రకాష్ చంద్ర సెఠి (బీజేపీ)	చంద్ర సారథి బెహరా (బీజేడీ)	3,809
దసపల్లా	రమేష్ చంద్ర బెహరా (బీజేడీ)	రాఘబ్ మల్లిక్ (బీజేపీ)	6,296
దేవ్‌గడ్	రోమాంచన్ రంజన్ బిశ్వాల్ (బీజేడీ)	సుబాష్ చంద్ర పాణిగ్రాహి (బీజేపీ)	15,792
ధామ్‌నగర్	సూర్యవంశీ సూరజ్ స్థితప్రజ్ఞ (బీజేపీ)	సంజయ కుమార్ దాస్ (బీజేడీ)	8,095
ధర్మగడ్	సుధీర్ రంజన్ పట్టజోషి (బీజేపీ)	పుష్పేంద్ర సింగ్‌దేవ్ (బీజేడీ)	18,927
ధర్మశాల	హిమాంశు శేఖర్ సాహు (స్వతంత్ర)	ప్రణబ్ కుమార్ బల్వంత్రాయ్ (బీజేడీ)	79,759
ఢెంకనాల్	కృష్ణచంద్ర పాత్రొ (బీజేపీ)	సుధీర్ కుమార్ సామల్ (బీజేడీ)	20,439
దిగొపాహాండి	సిద్ధాంత మహాపాత్రొ (బీజేపీ)	బిప్లబ్ పాత్రొ (బీజేడీ)	16,847
జి. ఉదయగిరి	ప్రఫుల్ల చంద్ర ప్రధాన్ (కాంగ్రెసు)	మానగోబింద ప్రధాన్ (బీజేపీ)	7,857
గోపాలపూర్	బిభూతి భూషణ్ జెనా (బీజేపీ)	బిక్రమ కుమార్ పండా (బీజేడీ)	9,062
గుణుపురం	సత్యజిత్ గొమాంగో(కాంగ్రెసు)	రఘునాథ గొమాంగో (బీజేడీ)	29,885
హిందోల్	సీమారాణి నాయక్ (బీజేపీ)	మహేష్ సాహు (బీజేడీ)	11827
జగత్‌సింగ్‌పూర్	అమరేంద్ర దాస్ (బీజేపీ)	ప్రశాంత కుమార్ ముదులి (బీజేడీ)	22,138
జాజ్‌పూర్	సుజాత సాహు (బీజేడీ)	గౌతమ్ రాయ్ (బీజేపీ)	2,564
జలేశ్వర్	అశ్విని కుమార్ పాత్రొ (బీజేడీ)	బ్రజమోహన్ ప్రధాన్ (బీజేపీ)	319
జొషిపూర్	గణేష్ రామ్ సింఘ్‌ఖుంటియా (బీజేపీ)	చక్రధర హేంబ్రమ్ (బీజేడీ)	34,667

- మిగతా 8లో

న్యూస్‌రీల్

షాపింగ్ మాల్‌లో ఆరని మంటలు



సహాయక చర్యలు చేపడుతున్న అగ్నిమాపక సిబ్బంది

పర్లాకిమిడి: పట్టణంలోని రాజవీధిలో బరాటం షాపింగ్ మాల్‌లో రెండు రోజుల క్రితం చెలరేగిన మంటలు బుధవారం కూడా అదుపులోకి రాలేదు. బుధవారం కూడా అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు కొనసాగించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో చెలరేగిన మంటలు రెండో అంతస్తుకు చేరుకున్నాయి. ఈ ఘటనలో ప్రత్యేక గదిలో ఉన్న పట్టుచీరల స్టాక్ కాలి బూడిదైనట్లు యజమాని బరాటం శ్రీకాంత్ తెలిపారు. విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు.

ఏఓబీలో బాంబుల గుర్తింపు



బీఎస్‌ఎఫ్ దళాలు గుర్తించిన ఐఈడీ బాంబులు

కొరాపుట్/జయపురం : ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో రెండు ఐఈడీ బాంబు(టిఫిన్ బాక్సు)లను బీఎస్‌ఎఫ్ దళాలు గుర్తించాయి. బుధవారం కొరాపుట్ జిల్లా మాచ్‌ఖండ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చికెన్‌పుట్ గ్రామ పంచాయతీ కొడాపుట్ పరిధిలో అటవీ ప్రాంతంలో కొండపై వీటిని కనుగొన్నారు. ఒకటి 5 కేజీలు, మరొకటి 2 కేజీలు ఉన్నాయి. మావోయిస్టులు సంచారం ఉండే ఈ ప్రాంతంలో భద్రతా బలగాల లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశారు. మావోయిస్టుల కోసం గాలిస్తుండగా వీటిని బలగాలు గుర్తించారు. అనంతరం విధ్వంసక నిరోధక దళం ద్వారా నిర్వీర్యం చేశారు.

ఢిల్లీకి పయనమైన ధర్మేంద్ర ప్రధాన్

భువనేశ్వర్: కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఢిల్లీకి పయనమయ్యారు. రాష్ట్రంలో ముగిసిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించిన తర్వాత ఆయన బయలుదేరి వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సంబల్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన పోటీ చేసి విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఢిల్లీలో జాతీయ గణతంత్ర కూటమి (ఎన్డీయే) మండలి కీలక సమావేశానికి ఆయన హాజరుకానున్నట్లు సమాచారం.

సీఎం నవీన్ పట్నాయక్ రాజీనామా



గవర్నర్‌కు రాజీనామా పత్రం సమర్పించిన ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్

- ఆమోదించిన గవర్నర్

భువనేశ్వర్: బిజూ జనతా దళ్ అధినేత, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. ఒడిశా సీఎంగా 24 ఏళ్ల 89 రోజుల పాటు సాగిన తన అద్భుతమైన పాలనకు ముగింపు పలికిన నవీన్ పట్నాయక్ తన రాజీనామా లేఖను గవర్నర్‌కు సమర్పించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు తన నివాసం 'నవీన్ నివాస్' నుంచి రాజ్ భవన్‌కు వెళ్లి, రాష్ట్ర గవర్నర్ రఘుబర్ దాస్‌కు రాజీనామా లేఖను అందజేశారు. తాజాగా ముగిసిన శాసన సభ ఎన్నికలలో కేవలం 51 సీట్లు మాత్రమే గెలుచుకోవడం ద్వారా బిజూ జనతా దళ్ బలం కోల్పోవడంతో ఒడిశా ముఖ్యమంత్రిగా నవీన్ పట్నాయక్ పదవీకాలం ముగిసిపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ 78 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 సీట్లు గెలుచుకుంది. ఈ సందర్భంగా సీఎం రాజీనామాను రాష్ట్ర గవర్నరు ఆమోదించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ కోరారు. వీరి మధ్య కాసేపు సంభాషణ కొనసాగింది.

రేపటి నుంచి అగ్నిగంగమ్మ ఉత్సవాలు



అగ్నిగంగమ్మ అమ్మవారు

రాయగడ: స్థానిక పిట్టలవీధిలో అగ్నిగంగమ్మ అమ్మవారి వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు సన్నాహాలు దాదాపు పూర్తయ్యాయి. ప్రతి ఏడాది అమ్మవారి ఉత్సవాలను హిందూ ముస్లింలు కలిసి నిర్వహిస్తుండటం విశేషం. ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఏడాది కూడా ఉత్సవాఉ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

త్వరలో ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయిస్తాం

- బీఎస్‌కేవై స్థానంలో ఆయుష్మాన్ భారత్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్



విలేకర్లతో మాట్లాడుతున్న మన్మోహన్ సామల్

భువనేశ్వర్: రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం ఏర్పాటు సన్నాహాల్లో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిని ఎంపిక చేయడంలో ఉన్నత స్థాయిలో చర్చ కొనసాగుతోంది. అతి త్వరలోనే ముఖ్యమంత్రి అభ్యర్థి ఖరారవుతారని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ విలేకర్లకు తెలిపారు. ఈ వ్యవహారంలో పార్టీ పార్లమెంటరీ బోర్డు తదుపరి ముఖ్యమంత్రిపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. ఈ నెల 10న బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ గతంలోనే ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే ఒడియా వ్యక్తి తదుపరి ముఖ్యమంత్రి అవుతారని ప్రధాని నిర్దేశించిన ప్రామాణికలు ఆధారంగానే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. కొత్త ప్రభుత్వం ప్రధాన కార్యాచరణపై మాట్లాడుతూ బిజూ జనతా దళ్ ప్రభుత్వం ప్రారంభించిన బిజూ స్వాస్థ్య కళ్యాణ్ యోజన (బీఎస్‌కేవై) స్థానంలో ఆయుష్మాన్ భారత్ పథకం వస్తుందని ప్రకటించారు. బీఎస్‌కేవై పరిమిత పరిధిని కలిగి ఉందని, ఆయుష్మాన్ భారత్ యోజన వల్ల రాష్ట్రం వెలుపల ఉన్న 1.5 కోట్ల మంది ఒడియా ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని సామల్ తెలిపారు. సాధారణ ప్రజలకు ఎలాంటి పరిమితి లేకుండా రూ. 5 లక్షల కవరేజీ లభిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు బీజేపీ చేసిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. బీజేడీ అవినీతి పాలనతో విసిగిపోయిన ప్రజలే ఎన్నికల్లో పోరాడారని పేర్కొన్నారు. ఒడియా ఆత్మ గౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించే దిశలో బీజేపీ హామీలను ప్రజలు విశ్వసించారని, కొత్త ప్రభుత్వం కచ్చితంగా వారి కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఒడియాయేతర సీఎం ఆలోచనను ప్రజలు తిరస్కరించి బీజేపీకి పట్టం కట్టారని సామల్ తెలిపారు.

క్లుప్తంగా

అగ్ని గంగమ్మ సన్నిధిలో పొట్టంగి ఎమ్మెల్యే



అమ్మవారిని దర్శించుకుంటున్న రామ్ ఖడం

కొరాపుట్: అగ్ని గంగమ్మ అమ్మవారిని పొట్టంగి నూతన ఎమ్మెల్యే రామ్ ఖడం దర్శించుకున్నారు. బుధవారం కొరాపుట్ జిల్లా సిమిలిగుడ పట్టణంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న సంబరాల్లో భాగంగా చివరి రోజు బుధవారం భక్తులు పోటెత్తారు. పొట్టంగి అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ తరఫున ఖడం గెలవడంతో అనుచరులతో కలిసి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎమ్మెల్యే అప్పలస్వామికి అభినందనలు



ఎమ్మెల్యే అప్పలస్వామిని అభినందిస్తున్న రాయిసింగి, రాజు తదితరులు

రాయగడ: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో రాయగడ శాసనసభ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి అప్పలస్వామి కద్రకకు రాయగడ మజ్జిగౌరి మందిర పరిచాలన కమిటీ ప్రతినిధులు అభినందించారు. విజయం సాధించిన అనంతరం అప్పలస్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మజ్జిగౌరి మేనేజింగ్ ట్రస్టీ రాయిసింగి బిడిక, సభ్యులు ఇప్పిలి సన్యాసిరాజు తదితరులు కద్రకకు అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపిక అందించి సత్కరించారు. మందిరం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ప్రకటించారు.

కర్ణాటక పోలీసుల అదుపులో కలిమెల వైద్యుడు



అమ్లాన్ బోయి

మల్కన్‌గిరి: మూడు రోజులుగా కనిపించకుండా పోయిన జిల్లాలోని కలిమెల సమితి ఆరోగ్య కేంద్రం వైద్యుడు అమ్లాన్ బోయి ఆచూకీ దొరికింది. బుధవారం ఉదయం కర్ణాటక పోలీసులు ఇతనిని అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్పీ నితీష్ వాద్వానీ జిల్లా నుంచి ప్రత్యేక పోలీసు బృందాన్ని కర్ణాటక పంపుతున్నారు. ఇక్కడికి తీసుకొచ్చిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు.

కొరాపుట్ జిల్లాల్లో 'మనోహర' విజయం



దాబుగాం ఎమ్మెల్యే మనోహర్ రంధారి

కొరాపుట్: బిజూ జనతాదల్ పార్టీ తరఫున అవిభక్త కొరాపుట్ జిల్లాల నుంచి దాబుగాం ఎమ్మెల్యే మనోహర్ రంధారి మాత్రమే గెలుపొందారు. కొరాపుట్, రాయగడ, మల్కన్‌గిరి, నబరంగ్‌పూర్ జిల్లాల్లో 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు ఉన్నాయి. ఇందులో రంధారి ఒక్కరే విజయం సాధించారు. రెవెన్యూ విభాగంలో గుమస్తాగా పనిచేసిన రంధారి 2009, 2014 ఎన్నికల్లో నబరంగ్‌పూర్ నుంచి గెలుపొందారు. 2019, 2014 ఎన్నికల్లో దాబుగాం నుంచి విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో రంధారి ఒక్కరే గెలుపొందడం ఆ పార్టీకి ఊరట. రంధారి సతీమణి పౌర సరఫరాల శాఖలో ఉన్నతోద్యోగినిగా పని చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో 'ఒకేఒక్కడు' సప్తగిరి శంకర ఉల్క



ఎంపీ సప్తగిరి ఉల్కతో కాంగ్రెస్ నేతలు

జయపురం: కొరాపుట్ లోక్‌సభ ఎన్నికలో రెండో సారి విజయం సాధించిన కాంగ్రెస్ నేత సప్తగిరి శంకర ఉల్క రికార్డు సృష్టించారు. బీజేపీ రాష్ట్రంలో అన్ని ఎంపీ స్థానాల్లోనూ ప్రభావం చూపగా ఆ సునామీని తట్టుకొని మరీ ఇక్కడ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ తరఫున ఒకేఒక్కడిగా నిలిచారు. 2019 ఎన్నికల్లో కేవలం 3622 ఓట్ల ఆధిక్యతతో మొదటిసారి విజయం సాధించిన ఉల్క ఈ ఎన్నికల్లో మాత్రం 1,47,744 ఓట్ల మెజార్టీ సాధించారు. గత ఎన్నికలు, ప్రస్తుత ఎన్నికల్లోనూ రాష్ట్రంలో ఏకైక కాంగ్రెస్ ఎంపీ ఉల్క కావడం గమనార్హం. ఐదేళ్లగా పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై సాగించిన పోరాటమే ఈ విజయానికి కారణమని తెలుస్తోంది.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



భువనేశ్వర్: ఐఐటీ క్యాంపస్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం



రాయగడ:మొక్కలు నాటుతున్న డీఎఫ్ఓ సచిన్, అటవీ శాఖ సిబ్బంది



రాయగడ:సెంచురియన్ విద్యార్థుల ర్యాలీ



జయపురం: మొక్కలు నాటుతున్న అతిథులు

భువనేశ్వర్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్‌లో భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. 'భూ పునరుద్ధరణ, ఎడారీకరణను అరికట్టడం, కరువును తట్టుకునే శక్తిని నిర్మించడం' అనే వార్షిక నినాదంతో పరిశుభ్రమైన, పచ్చటి పర్యావరణం పట్ల తన నిబద్ధతను ఈ సంస్థ పునరుద్ఘాటించింది. ఇన్స్టిట్యూట్ క్యాంపస్ ఆవరణలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించింది. సుమారు 100 రకాల పూలు, పండ్ల మొక్కలు నాటారు. ఐఐటీ రిజిస్ట్రార్ బామదేవ్ ఆచార్య, సంస్థ ప్రొఫెసర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాబోయే 2, 3 నెలల్లో సుమారు 1,000 మొక్కలను నాటడం లక్ష్యంగా ఈ భారీ కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ ఉద్యానవన నిపుణులు కామిరెడ్డి విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. దాదాపు 943 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఐఐటీ భువనేశ్వర్ క్యాంపస్ 50,000 పైబడి నిత్య హరిత, ఆకురాల్చే, పుష్పాలు, ఫలాలను ఇచ్చే చెట్లకు ఐఐటీ నిలయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

రాయగడ: మానవ మనుగడకు దోహదపడే మొక్కలను నాటి పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా అటవీ శాఖ (డీఎఫ్ఓ) అధికారి సచిన్ అన్నాసాహెబ్ ఓలె అన్నారు. ప్రపంచ పర్యవరణ దినోత్సవం సందర్భంగా రైతు కాలనీలోని ఫారెస్ట్ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల నరికివేత వల్ల పర్యావరణంలో విపరీత మార్పులు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏసీఎఫ్ఓ అశోక్‌కుమార్ ప్రధాన్, సంజీవ్ కుమార్ ప్రష్టి తదితరులు పాల్గొన్నారు. స్థానిక పితామహాల్‌లో సెంచూరియన్ యూనివర్శిటీలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వర్శిటీ డైరెక్టర్ రాజేష్ పాడి, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇండియన్ మెటల్స్ అండ్ ఫెర్రొఎల్లాయిస్ (ఇంఫా) ఆధ్వర్యంలో ఇంపా మైదానంలో మొక్కలు నాటారు.

జయపురం: జీవరాశి మనుగడకు పర్యావరణ పరిరక్షణ అవసరమని కొరాపుట్ జిల్లా న్యాయ సేవాప్రదీకరణ కార్యదర్శి సుమన్ జెనా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా జిల్లా న్యాయ సేవా ప్రదీకరణ, జయపురం అటవీ డివిజన్, లైఫ్‌లైన్ సొసైటీలు సంయుక్తంగా గగణాపూర్‌లో న్యాయ సచేతన శిబిరం నిర్వహించారు. పలువురు అతిథులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జయపురం డీఎఫ్ఓ ప్రతాప్ కుమార్ బెహరా, జయపురం అటవీ రేంజ్ అధికారి సచితానంద పారిడ, న్యాయవాది, పోస్కో ప్రత్యేక కోర్టు ప్రభుత్వ పీపీ జి.గాయిత్రీ దేవి, లైఫ్‌లైన్ సొసైటీ డైరెక్టర్ జయసన్ ఖామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి చాటుకున్న కాంగ్రెస్

భువనేశ్వర్: సార్వత్రిక ఎన్నికల తాజా ఫలితాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ఉనికి చాటుకుంది. ఈ ఫలితాలతో కొంత మేరకు రాష్ట్ర కాంగ్రెసు వర్గాల్లో సంతోషం వ్యక్తమైంది. గత అసెంబ్లీ ఎన్నికలు కంటే ఈసారి అధిక స్థానాల్ని కైవసం చేసుకోవడం విశేషం. ఈ ఎన్నికల్లో 14 శాసన సభ స్థానాల్లో విజయం సాధించింది. ముఖ్యంగా దక్షిణ ఒడిశాలో సత్తా చాటుకుంది. ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శరత్ పట్నాయక్ 9 నుంచి 90 మిషన్ విజయవంతం కాకున్నా సభలో బలం పెరగడం ఊరట కలిగించింది. ఎప్పటి మాదిరిగానే ఈసారి సభలో మూడో స్థానంలో కొనసాగుతోంది. దక్షిణ ఒడిశాతో సహా భద్రక్, బాలేశ్వర్ జిల్లాల్లో పార్టీ సాఫల్యత పట్ల పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నియోజక వర్గాల్లో నిర్వహించిన ప్రచారం కాంగ్రెస్ సద్వినియోగం చేసుకోగలిగింది. దక్షిణ ఒడిశా పార్టీ ప్రతిష్ఠకు పట్టం గట్టింది. ఈ ఫలితాల్లో రెండంకెల సీట్లు రావడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం ప్రేరేపించింది. రాజ్‌గంగ్‌పూర్ నుంచి సి.ఎస్.రాజన్ ఎక్కా, పొట్టంగి నుంచి రామచంద్ర కదమ్, సన్నొఖేముండి నుంచి రమేష్ చంద్ర జెనా, కటక్–బరాబటి నుంచి సోఫియా ఫిర్దోష్, భవానీపట్న నుంచి సాగర్ దాస్, చిత్రకొండ నుంచి మంగు ఖీల్, లక్ష్మీపూర్ నుంచి పబిత్ర సంవుట, జయపురం నుంచి తారా ప్రసాద్ బాహినీపతి, గుణుపురం నుంచి సత్యజిత్ గొమాంగో ప్రధాన విజేతలుగా నిలిచారు. ఇండి కూటమి మిత్రపక్షమైన సీపీఐఎంకు చెందిన లక్ష్మణ్ ముండా బన్నై నుంచి గెలుపొందారు.

అధ్యక్షుల ఓటమి..

తాజా, మాజీ పీసీసీ ప్రముఖులు ఓటమి పాలయ్యారు. చాలా కాలం తర్వాత ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసి పీసీసీ అధ్యక్షుడు శరత్ పట్నాయక్ ఓడిపోయారు. ఆనంద్‌పూర్‌లో పీసీసీ మాజీ అధ్యక్షుడు జయదేవ్ జెనా, భండారీపొఖొరిలో పీసీసీ మాజీ అధ్యక్షుడు నిరంజన్ పట్నాయక్, కేంద్ర మాజీ మంత్రి భక్తచరణ్ దాస్ ఓటమి చవిచూశారు.

25 ఏళ్ల తర్వాత బీర్మిత్రాపూర్‌లో బీజేడీ బోణీ

భువనేశ్వర్: 25 ఏళ్ల తర్వాత బీర్మిత్రాపూర్‌లో బిజూ జనతా దళ్ ఖాతా తెరిచింది. గిరిజన నాయకుడు, జార్జ్ టిర్కీ కుమారుడు రోహిత్ జోసెఫ్ టిర్కీ శంఖం గుర్తుపై పోటీ చేసి విజేతగా నిలిచారు. తన సమీప ప్రత్యర్థి శంకర్ ఓరమ్‌పై 6,884 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆయనకు 84 వేల 116 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి శంకర్ ఓరమ్‌కు 77 వేల 232 ఓట్లు వచ్చాయి. జార్జ్ టిర్కీ 2019లో కాంగ్రెస్‌లో చేరిన తర్వాత కుమారుడు రోహిత్ జోసెఫ్ టిర్కీని కోసం బీరమిత్రపూర్ నుంచి బరిలోకి దింపినా ఫలితాలు అనుకూలించ లేదు. ఓటమి తర్వాత తండ్రీకొడుకులిద్దరూ కాంగ్రెస్‌ను వీడారు. జార్జ్ సేన పేరుతో బీర్మిత్రపూర్ అసెంబ్లీ సెగ్మెంటు ప్రాంతంలో వివిధ కార్యక్రమాలు కొనసాగించారు. 2024 ఎన్నికలకు ముందు రోహిత్‌ని బీజేడీలో చేర్చి టికెట్ దక్కించుకున్నారు. తరువాత, అతని తండ్రి కూడా బీజేడీలో చేరి జార్జ్ సేనని విలీనం చేశారు. జార్జ్, రోహిత్ బీజేడీలో చేరిన తర్వాత చాలా మంది అనుచరులు వీరికి దూరమయ్యారు. ఎన్నికల్లో సహకరించలేదు. నిహర్ సొరేన్ జేఎంఎం టికెట్‌పై నామినేషన్ దాఖలు చేసిన ఆయన అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడంతో రోహిత్ గెలుపు సుగమమైంది.

అవిభక్త కొరాపుట్‌లో కనుమరుగైన బీజేడీ

జయపురం: పాతికేళ్ల రాష్ట్రాన్ని పాలించిన బీజేడీ అవిభక్త కొరాపుట్ జిల్లాలో దాదాపు కనుమరుగైంది. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి అవిభక్త కొరాపుట్‌లో గల 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆధిపత్యం సాధించిన బీజేడీ 2019 ఎన్నికల్లో 12 స్థానాలలో విజయం సాధించటంతో పాటు ఎంపీ స్థానాన్ని గెలుచుకుంది. 2024 ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానాన్ని దక్కించుకోలేదు సరికదా 14 అసెంబ్లీ స్థానాలలో కేవలం నవరంగపూర్ జిల్లా దాబుగాంలో మాత్రం గెలుపొందింది. అవిభక్త కొరాపుట్‌లో కొరాపుట్, మల్కనగిరి, రాయగడ జిల్లాల్లో తుడుచిపెట్టుకుపోయింది. 2019 ఎన్నికల్లో కేవలం ఒక్క అసెంబ్లీ స్థానంలోనే గెలుపొందిన కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది. ఈ ఎన్నికల్లో ఏడు స్థానాలను కైవశం చేసుకొని పూర్వ వైభవానికి పునాది వేసుకుంది. రాయగడ జిల్లాలో 3, కొరాపుట్ జిల్లాలో 3, మల్కనగిరిలో ఒక స్థానంలో విజయభేరి మోగించింది. కొరాపుట్ లోక్‌సభ స్థానం మరోసారి దక్కించుకుంది. అయితే ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా పేరుగాంచిన నవరంగపూర్ జిల్లాలో మాత్రం ఒక్క స్థానం కూడా పొందలేకపోయింది. జిల్లాలో నాలుగింట మూడు అసెంబ్లీ స్థానాలు, నవరంగపూర్ ఎంపీ స్థానాన్ని బీజేపీ గెలుచుకుంది. మల్కనగిరి జిల్లాలో రెండింట ఒక స్థానం, కొరాపుట్ జిల్లాలో ఐదింట 2 స్థానాలు పొందిన బీజేపీ అవిభక్త కొరాపుట్‌లో రెండో రాజకీయ శక్తిగా నిలిచింది.

ఎంపీలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత



ధ్రువపత్రం అందుకుంటున్న నబరంగ్‌పూర్ ఎంపీ బలబద్ర మజ్జి



ధ్రువపత్రం అందుకుంటున్న కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉల్క

కొరాపుట్: అవిభక్త కొరాపుట్ జిల్లాలకు చెందిన ఎంపీలు బుధవారం ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు. నబరంగ్‌పూర్ ఎంపీగా బీజేపీ నుంచి గెలుపొందిన బలబద్ర మజ్జికి కలెక్టర్ డాక్టర్ కమలోచన్ మిశ్రా ధ్రువపత్రం అందజేశారు.బలబద్ర ఇండియన్ రైల్వేలో దేశంలోనే అత్యధిక వేతనంఅందుకుంటున్న తొలి పది మంది ఉన్నతోద్యోగుల్లో ఒకరు. తన ఉద్యోగం రాజీనామా చేసి బీజేడీ తరఫున 2014లో ఎంపీగా గెలుపొందారు. 2019లో ఇదే స్థానం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. తిరిగి అదే స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. మరోవైపు, కొరాపుట్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి గెలుపొందిన సప్తగిరి ఉల్కకు కలెక్టర్ వి.కీర్తి వాసన ధ్రువపత్రం అందజేశారు. ఉల్క ఈ స్థానం నుంచి వరుసగా రెండో సారి గెలుపొందారు. 2019లో కాంగ్రెస్ నుంచి ఉల్క ఒక్కరే విజయం సాధించారు. యాదృచ్ఛికంగా ఈ విడత కూడా రాష్ట్రం నుంచి ఉల్క ఒక్కరే కాంగ్రెస్ తరఫున గెలుపొందడం విశేషం.

అంబులెన్స్ సిబ్బందిపై దాడి



అంబులెన్స్ వద్ద సిబ్బంది

రాయగడ: అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్‌లో రోగిని తీసుకువెళుతుండగా కొంతమంది దుండగులు అడ్డగించి సిబ్బందిపై దాడి చేశారు. అనంతరం అంబులెన్స్ తాళాలు పట్టుకుపోయారు. ఈ అమానవీయ ఘటన కాసీపూర్ సమితి టికిరి పంచాయతీ దొరాగుడ పోలీస్ స్టేషన్ పరిధి నువాపడ కూడలిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ మేరకు అంబులెన్స్ డ్రైవర్ పద్మచరణ్ నాయక్ దొరాగుడ పోలీస్‌స్టేషన్‌లోఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఐఐసీ కిరణ్ బాలా సాహు విలేకరులకు వివరాలు వెల్లడించారు. టికిరి నుంచి డొంగాసిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అత్యవసరంగా రోగిని అంబులెన్సులో తీసుకెళ్తుండగా నువాపడ కూడలి వద్ద ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి అడ్డుకున్నారు. అనంతరం సిబ్బందిపై దాడి చేసి తాళాలు తీసుకువెళ్లారు. గాయాలు పాలైన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం బాధితులను ఆస్పత్రికి తరలించారు. దుండగులు ఎందుకు ఈ చర్యకు పాల్పడ్డారో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దోపిడీ కేసులో నిందితుల అరెస్టు



అరెస్టయిన నిందితులతో పోలీసులు

రాయగడ: రాయగడ నుంచి సరిహద్దు ప్రాంతమైన కెరడ వరకు ఇటీవల జరిగిన పలు దోపిడీ కేసులకు సంబంధించి శెశిఖాల్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి చెందిన మీనాక సూర్యకుమార్ (37), విశాఖపట్నం జిల్లా ఆరిలోవకు చెందిన పి.చంద్రశేఖర్ (40), సదర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుంబిగుడ ప్రాంతానికి చెందిన సిద్దు మెలక (23), ఉన్నారు. వీరి వద్ద నుంచి 123 గ్రాముల ఆరు బంగారు ముక్కలు, 41.999 గ్రాముల బంగారు గొలుసు, 34.540 గ్రాముల బంగారు మంగళ సూత్రం, 13.110 గ్రాముల బంగారు చైన్, నాలుగు మొబైల్ ఫోన్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ఎస్పీ హరీష్ బుధవారం రాయగడ జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. నిందితులు నిర్మానుష్యమైన ప్రాంతాల్లో కాపు కాసి ద్విచక్రవాహనాలను అడ్డగించి మారనాయుధాలతో బెదిరించి దోపిడీలకు పాల్పడుతుండేవారని వివరించారు. ఈ క్రమంలో శెశిఖాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతేడాది నవంబరు నుంచి ఈ ఏడాది మే 5 వరకు ఏడు కేసులు నమోదు కాగా పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నారని తెలిపారు. వీరందరినీ కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో శెశిఖాల్ ఐఐసీ మున్ని ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ విజేతలు వీరే

▶7వ పేజీ తరువాయి

జయదేవ్	నబకిషోర్ మల్లిక్ (బీజేడీ)	అరబింద ధాలీ (బీజేపీ)	21,473
జయపురం	తారా ప్రసాద్‌బాహినీపతి (కాంగ్రెసు)	ఇందిరా నొందొ (బీజేడీ)	13,111
ఝొరిగాంవ్	నరసింగ భత్ర (బీజేపీ)	రమేష్ చంద్ర మాఝి (బీజేడీ)	3,278
జునాగడ్	దిబ్య శంకర మిశ్రా (బీజేడీ)	మనోజ్ కుమార్ బెహరా (బీజేపీ)	1,338
కబిసూర్య నగర్	ప్రతాప్ చంద్ర నాయక్ (బీజేపీ)	లతికా ప్రధాన్ (బీజేడీ)	30,173
కాకత్‌పూర్	తుషార్ కాంతి బెహరా (బీజేడీ)	బైధర్ మల్లిక్ (బీజేపీ)	23,151
కామాక్య నగర్	శత్రుఘ్న జెనా (బీజేపీ)	ప్రఫుల్ల కుమార్ మల్లిక్ (బీజేడీ)	4,662
కొంటామల్	కన్హైచరణ్ డొంగా(బీజేపీ)	మహోధర్ రాణా (బీజేడీ)	7,149
కరంజియా	పద్మచరణ్ హైబ్రూ (బీజేపీ)	బాసంతి హేంబ్రమ్ (బీజేడీ)	29,499
కేంద్రాపడా	గణేశ్వర బెహరా (బీజేడీ)	గీతాంజలి సెఠి (బీజేపీ)	35,418
కెంజొహర్	మోహన్ చరణ్ మాఝి (బీజేపీ)	మీనా మాఝి (బీజేడీ)	11,577
ఖల్లికోట్	పూర్ణచంద్ర సెఠి (బీజేపీ)	సూర్యమణి బైద్య (బీజేడీ)	23,057
ఖరియార్	అధిరాజ్ మోహన్ పాణిగ్రాహి (బీజేడీ)	హితేష్ కుమార్ బగర్తి (బీజేపీ)	9,618
కొరాపుట్	రఘురామ్ మచ్చ(బీజేపీ)	రఘురామ్ పడాల్ (బీజేడీ)	2,524
కొరై	ఆకాష్ దాస్ నాయక్ (బీజేపీ)	సంధ్యా రాణి దాస్ (బీజేడీ)	5,646
కోట్‌పాడ్	రూపు భత్ర (బీజేపీ)	చంద్ర శేఖర మాఝి (బీజేడీ)	26,264
కుచిండా	రబి నారాయణ నాయక్ (బీజేపీ)	రాజేంద్ర కుమార్ ఛత్రియా (బీజేడీ)	32,220
లక్ష్మీపూర్	పబిత్ర సంవుటా (కాంగ్రెసు)	ప్రభు జానీ (బీజేడీ)	21,262
లంజిగడ్	ప్రదీప్ కుమార్ దిషారి (బీజేడీ)	బలభద్ర మాఝి (కాంగ్రెసు)	6,501
మహోకల్పడా	దుర్గా ప్రసన్న నాయక్ (బీజేపీ)	అతున్ సవ్యసాచి నాయక్ (బీజేడీ)	33,526
మహంగ	శారదా ప్రసాద్ పధాన్ (స్వతంత్ర)	అంకిత్ ప్రతాప్ జెనా (బీజేడీ)	7,423
మోహన	దాసరథి గొమాంగో (కాంగ్రెసు)	ప్రశాంత కుమార్ మల్లిక్ (బీజేపీ)	4,059
మొరొడా	డాక్టరు కృష్ణ చంద్రమహోపాత్రొ (బీజేపీ)	ప్రతీనంద కనుంగో (బీజేడీ)	33,270
నవరంగపూర్	గౌరీ శంకర మాఝి (బీజేపీ)	కౌసల్య ప్రధాని (బీజేడీ)	25,094
నొర్లా	మనోరమ మహంతి (బీజేడీ)	భక్త చరణ్ దాస్ (కాంగ్రెసు)	5,205
నయాగడ్	అరుణ్ కుమార్ సాహు (బీజేడీ)	ప్రత్యూష రాజేశ్వరి సింగ్ (బీజేపీ)	439
నియాలి	ఛొబ్బి మల్లిక్ (బీజేపీ)	డాక్టరు ప్రమోద్ కుమార్ మల్లిక్ (బీజేడీ)	1,452
నీలగిరి	సంతోష్ ఖటువా (బీజేపీ)	సుకాంత కుమార్ నాయక్ (బీజేడీ)	19,839
నిమాపడా	ప్రభాతి పరిడా (బీజేపీ)	దిలీప్ కుమార్ నాయక్ (బీజేడీ)	4,588
నువాపడా	రాజేంద్ర ధొలొఖియా (బీజేడీ)	ఘాసీరామ్ మాఝి (స్వతంత్ర)	10,881
పదమపూర్	బొర్షా సింగ్ బొరిహో (బీజేడీ)	గోబర్ధన్ భొయి (బీజేపీ)	10,993
పల్లొలొహొడా	అశోక్ మహంతి (బీజేపీ)	ముకేష్ కుమార్ పాల్ (బీజేడీ)	7,563
పర్లాఖెముండి	రూపేష్ కుమార్ పాణిగ్రాహి (బీజేడీ)	కోడూరు నారాయణ రావు (బీజేపీ)	3,998
పారొజొంగ్	బిభూతి భూషణ్ ప్రధాన్ (బీజేపీ)	డాక్టరు నృసింహ చరణ్ సాహు (బీజేడీ)	32,162
పటకురా	అరవింద మహోపాత్రొ (బీజేడీ)	తేజేశ్వర పరిడా (బీజేపీ)	13,822
పటనా	అఖిల్ చంద్ర నాయక్ (బీజేపీ)	జగన్నాథ్ నాయక్ (బీజేడీ)	37,979
పట్నాగొడొ	కనక వర్ధన సింగ్‌దేవ్ (బీజేపీ)	సరోజ్ కుమార్ మెహర్ (బీజేడీ)	1,357
ఫుల్బాణి	ఉమా చరణ్ మల్లిక్ (బీజేపీ)	జయశ్రీ కన్హర్ (బీజేడీ)	2,858
పిప్పిలి	ఆశ్రిత్ పట్నాయక్ (బీజేపీ)	రుద్ర ప్రతాప్ మహోరథి (బీజేడీ)	15,162
పాలొసారా	గోకులానంద మల్లిక్ (బీజేపీ)	శ్రీకాంత సాహు (బీజేడీ)	20,946
పొట్టంగి	రామచంద్ర కదమ్ (కాంగ్రెసు)	ప్రఫుల్ల కుమార్ పంగి (బీజేడీ)	1,919
పూరీ	సునీల్ కుమార్ మహంతి (బీజేడీ)	జయంత కుమార్ షడంగి (బీజేపీ)	5,178
రఘునాథపల్లి	దుర్గాచరణ్ తంతి(బీజేపీ)	అర్చన రేఖ బెహరా (బీజేడీ)	5,774
రాయ్‌రంగపూర్	జలేన్ నాయక్ (బీజేపీ)	రాయ్‌సేన్ ముర్ము (బీజేడీ)	7,693
రాజగంగపూర్	సి. ఎస్. రాజెన్ ఎక్కా (కాంగ్రెసు)	అనిల్ బర్వా (బీజేడీ)	10,184
రొణొపూర్	సురమా పాఢి (బీజేపీ)	సత్యనారాయణ ప్రధాన్ (బీజేడీ)	15,544
రాయగడ	కదర్క అప్పల స్వామి (కాంగ్రెసు)	అనసూయ మాఝి (బీజేడీ)	29,186
రెముణా	గోబింద చంద్ర దాస్ (బీజేపీ)	బిద్యాస్మిత మహోలిక్ (బీజేడీ)	24,168
రెంగాలి	సుదర్శన్ హరిపాల్ (బీజేడీ)	నౌరి నాయక్ (బీజేపీ)	73,420
సాలేపూర్	ప్రశాంత బెహరా (బీజేడీ)	అరిందమ్ రాయ్ (బీజేపీ)	7,594
సన్నొఖెముండి	రమేష్ చంద్ర జెనా (కాంగ్రెసు)	సులక్షణ గీతాంజలి దేవి (బీజేడీ)	10,662
సారొసొంకా	భాదవ్ హంసదా (బీజేపీ)	దేబాశిష్ మరాండి (బీజేడీ)	13,652
సత్యబాది	ఓం ప్రకాష్ మిశ్రా (బీజేపీ)	సంజయ కుమార్ దాస్ బర్మ (బీజేడీ)	17,708
సిములియా	పద్మలోచన్ పండా (బీజేపీ)	సుబాషిణి సాహు (బీజేడీ)	13,183
సోన్‌పూర్	నిరంజన్ పూజారి (బీజేడీ)	ప్రమోద్ కుమార్ మహోపాత్రొ (బీజేపీ)	15,239
సొరొ	మాధవ ధొడొ (బీజేడీ)	పరశురామ్ ధొడొ (బీజేపీ)	802
సుకింద	ప్రదీప్ బల్ సామంత్ (బీజేపీ)	ప్రీతిరంజన్ ఘొడై (బీజేడీ)	9,577
సుందరగడ్	జోగేష్ కుమార్ సింగ్ (బీజేడీ)	కుసుమ్ టెట్టే (బీజేపీ)	9,122
సురొడా	నీలమని బిసొయి (బీజేపీ)	సంఘమిత్ర స్వంయి (బీజేడీ)	28,224
తాల్చేరు	బ్రొజొ కిషోర్ ప్రధాన్ (బీజేడీ)	కాలంది చరణ్ సామల్ (బీజేపీ)	32,122
తొలొసొరా	భబాని శంకర్ భొయి (బీజేపీ)	బినాయక్ కుమార్ టొప్పొ (బీజేడీ)	17,189
తెల్కొయ్	డాక్టరు ఫకీర్ మోహన్‌నాయక్(బీజేపీ)	మాధబ సర్దార్ (బీజేడీ)	9,439
తిర్తోల్	రమాకాంత భొయి (బీజేడీ)	రాజకిషోర్ బెహరా (బీజేపీ)	28,495
ఉదొలా	భాస్కర్ మఢై (బీజేపీ)	శ్రీనాథ్ సొరేన్ (బీజేడీ)	6,517
ఉమర్‌కోట్	నిత్యానంద గోండ్ (బీజేపీ)	నబీన నాయక్ (బీజేడీ)	10,373

గజపతి జిల్లాలో మళ్లీ 'ప్రతిపక్ష' ఫలితాలే



మోహనా ఎమ్మెల్యే దాశరథి గొమాంగో (కాంగ్రెస్)



పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ (బీజేడీ)

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో వెల్లడైన ఎన్నికల ఫలితాలతో ప్రజలు కాస్త అసంతృప్తికి గురవుతున్నారు. వెనుకబాటు జిల్లాగా ఉన్న గజపతిలో రెండు నియోజకవర్గాలు పర్లాకిమిడి, మోహనా (ఎస్టీ)లో రాష్ట్రంలో త్వరలో ఏర్పడే బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయి. 2019లోనూ పర్లాకిమిడి నుంచి బీజేపీ, మోహనా నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా రాష్ట్రంలో మాత్రం నవీన్ నేతృత్వంలోని బీజేడీ ప్రభుత్వం ఏర్పాటైంది. 2024లో రాష్ట్ర వ్యాప్తంలో బీజేపీకి ప్రజలు పట్టంకట్టగా గజపతి జిల్లాలో రెండుస్థానాలు కాంగ్రెస్, బీజేడీ కైవసం చేసుకుని ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులుగా మిగిలారు. పర్లాకిమిడి బీజేడీ అభ్యర్థి రూపేష్ పాణిగ్రాహి తన సమీప ప్రత్యర్థి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోడూరు నారాయణరావుపై 4107 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నారాయణరావుకు 51,019 ఓట్లు రాగా, రూపేష్‌కు 55126 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి బిజయ కుమార్ పట్నాయక్‌కు 34,852 ఓట్లు పోలయ్యాయి. నారాయణ రావు ఈ ఎన్నికల్లో ప్రచారం కంటే అభిమానుల పొగడ్తలతో మునిగి గుసాని, పర్లాకిమిడి, కాశీనగర్‌లో సరిగ్గా ప్రచారం చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ నారాయణ రావు గెలిస్తే రాష్ట్ర కేబినెట్‌లో మంత్రి పదవి లభించే అవకాశాలు మెండుగా ఉండేవని సీనియర్ బీజేపీ నాయకులు చెబుతున్నారు. ఇక మోహనా ఎస్టీ నియోజకవర్గంలో కాంగ్రెస్ గత ఎన్నికల్లో విజయం సాధించినట్టే ఈసారి డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే దాశరథి గొమాంగో తన సమీప బీజేపీ అభ్యర్థి ప్రశాంత్ మల్లిక్‌పై 4281 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దాశరథి గొమాంగోకు 61,818 ఓట్లు, బీజేపీ అభ్యర్థి ప్రశాంత్ మల్లిక్‌కు 57,537 ఓట్లు, బీజేడీ అభ్యర్థి అంతర్యామి గొమాంగోకు 47,105 ఓట్లు పోలయ్యాయి.

క్లుప్తంగా

నిషేధిత క్రిమిసంహారక మందు అక్రమ రవాణా



ఒడిశా నుంచి ప్రైవేట్ బస్సులో తరలించిన నిషేధిత గడ్డి మందు గ్లెసైల్ బాక్సులు

కురుపాం: రాష్ట్రంలో నిషేధించిన క్రిమిసంహారక (గడ్డిమందు) మందు గ్లెసైల్‌ను ఒడిశా నుంచి కురుపాం మండల కేంద్రానికి ప్రైవేట్ బస్సుల్లో తరలిస్తున్నారు. గుప్‌చుప్‌గా స్థానిక వ్యాపారులు విక్రయాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్లెసైల్ క్రిమిసంహారక మందు చాలా ప్రమాదకరం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అప్పటి నుంచి ఎవరైనా మార్కెట్లో క్రయ విక్రయాలు చేస్తే అటువంటి వారిపై కేసులు కూడా పెట్టేవారు. ముఖ్యంగా గ్లెసైల్ క్రిమిసంహారక మందు తీసుకుని ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిషేధిత క్రిమిసంహారక మందు ఒడిశా నుంచి అక్రమంగా రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

సీతానగరం: మండలంలోని పెదభోగిలి పంచాయతీ హడ్కోకాలనీలో తమ్ముడు గుజ్జల హేమంత్‌ను హత్యచేసినట్లు వచ్చిన అభియోగంపై నిందితుడు, హతుడి అన్నయ్య గుజ్జల రవీంద్రకుమార్‌ను బుధవారం ఉదయం పార్వతీపురం రూరల్ సీఐ కె రవికుమార్ అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు ఎస్సై ఎం.రాజేష్ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం గుజ్జల హేమంత్(42)ను ఆస్తి తగాదా క్రమంలో హతుడి అన్న గుజ్జల రవీంద్రకుమార్ కత్తితో దాడి చేసి హతమార్చినట్లు వివరించారు.

అన్నసమారాధన



అన్నప్రసాదం వడ్డిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రెయ్యి శంకర్‌రెడ్డి, తదితరులు

విజయనగరం టౌన్: పట్టణంలోని కంటోన్మెంట్ గూడ్స్‌షెడ్ వద్దనున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మాసశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ రెయ్యి శంకర్‌రెడ్డి నేతృత్వంలో బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహాశివునికి ప్రీతికరమైన మాసశివరాత్రి రోజున భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులు, దాతల సహాయ, సహకారాలతో కార్యక్రమాలను నిర్విఘ్నంగా చేయగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమణమ్మ, మారమ్మ, శోభారాణి, భీమరాజు, భరణి, తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాసుల జారీకి అంతరాయం

పార్వతీపురంటౌన్: పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో బస్‌పాసుల జారీకి అంతరాయం కలుగుతోందని ఆర్టీసీ డిపో మేనేజర్ కనకదుర్గ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు, పాసులపై ప్రయాణం చేసే ప్రయాణికులకు, బస్ పాసుల జారీ చేసే విధానం, సులభతరం చేసేందుకు బస్ పాస్ వెబ్‌సైట్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. ఈ నెల 6 నుంచి 7వ తేదీ వరకు ప్రస్తుతం పని చేస్తున్న వెబ్‌సైట్‌ను నిలుపుదల చేసినట్లు చెప్పారు. పార్వతీపురం బస్‌స్టేషన్‌లో ఉన్న, బస్‌పాస్ కౌంటర్ వద్ద రెండు రోజులు పాస్‌ల పంపిణీ నిలువుదల చేశామన్నారు. 8వ తేదీ నుంచి యథావిధిగా బస్‌పాస్‌లు జారీ చేస్తామని, వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

చిత్రలేఖనంపై దృష్టి సారించండి

- లైబ్రేరియన్ కృష్ణమూర్తి



తెర్లాం : చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

తెర్లాం: విద్యార్థులు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే చిత్రలేఖనంపై దృషి సారించాలని లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు.

ఎంజేపీ గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లిమర్ల: జిల్లాలోని ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్ సీహెచ్ రమామోహిని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 6 నుంచి 9 వతరగతి వరకు ఉన్న మిగులు సీట్లలో ప్రవేశానికి ఈనెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రవేశ పరీక్ష ఈనెల 20న జరుగుతుందని ఖాళీల వివరాలు ఆయా పాఠశాలల్లో పొందుపర్చినట్లు తెలిపారు.

పిడుగుల వానతో జాగ్రత్త

- కర్షకులపై పడుతున్న పిడుగులు
- జాగ్రత్తలు పాటించాలని వాతావరణ నిపుణుల సూచన

లక్కవరపుకోట: ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుతున్నాయి. వాతా వరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ఉరుములతో కూడిన వర్షం, పిడుగులు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు, నిర్వహణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఏ ప్రాంతంతో పిడుగులు పడతాయోనని ఒక ఆరగంట ముందే ఆప్రాంతంలో గల సెల్‌ఫోన్‌లకు విపత్తు, నిర్వహణశాఖ వారు మెసేజ్‌లు పెడుతున్నారు. ముఖ్యంగా పిడుగులు పడే సమయంలో సెల్‌ఫోన్‌లు వినియోగించేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షం వచ్చే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడుతుంటాయి. పిడుగుపాటు వల్ల విడుదలయ్యే పెద్ద పెద్ద ధ్వనులు, వెలుతురుతో పాటు విద్యుత్ శక్తి విడుదలవుతుంది. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పిడుగుపాటు బారి నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

లైట్నింగ్ కండక్టర్ ఏర్పాటు చేసుకోవాలి

పిడుగుపాటు నుంచి తప్పించుకునేందుకు ఎత్తైన ప్రదేశాల నుంచి నేరుగా భూమిలోకి లైట్నింగ్ కండక్టర్ ఏర్పాటు చేసుకోవాలి.దీన్ని ఏర్పాటు చేసుకోవడం వలన పిడుగులో ఉన్న విద్యుదావేశం భూమిలోకి ఆకర్షించుకుంటుంది. ఎత్తైన కట్టడాలు చేసినప్పుడు ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

అప్రమత్తతే శ్రీరామ రక్ష

మెరుపులు, ఉరుములు వచ్చే సమయంలో చెవులు గట్టిగా మూసుకోవాలి. పిడుగు శబ్దంతో వినికిడి శక్తి కోల్పోయే ప్రమాదం ఉంది.



ఇటీవల కొత్తవలస పరిసర ప్రాంతంలో పడిన పిడుగుకు కాలిపోతున్న కొబ్బరిచెట్టు

ఉరుములు, మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతానికి వెళ్లే అవకాశం లేపోతే నేలమీదకు పూర్తిగా కిందకు వంగాలి. నేలపై పడుకోకూడదు. నేలపై కూర్చున్నప్పుడు పాదాల ముందుభాగం మాత్రమే నేలను తాకాలి. శరీరంలోని మరే ఇతర భాగం నేలను తాకకుండా చూసుకోవాలి.
పాదాల మడమల ముందు ఒకదానిని ఒకటి తాకేలా ఉండాలి. అలా చేయడం వల్ల పిడుగు పడే సమయంలో నేలపై పడి దాని విద్యుత్ శక్తి ఒక పాదం నుంచి శరీరంలోకి ప్రవహించినా వెంటనే రెండో పాదం నుంచి తిరిగి భూమిలోకి ప్రవేశిస్తుంది.శరీరంలోకి విద్యుత్ ప్రవహించే అవకాశాలు తగ్గుతాయి.

ఇళ్లకు విద్యుత్ కరెంట్ ఎర్త్ ఏర్పాటు

మేఘాలు దట్టంగా కమ్ముకున్నప్పుడు, పిడుగులు పడతాయనే ఆలోచనకు రావాలి.

- కళ్లు మూసుకోవడం వల్ల ప్రసారకాంతి నుంచి తప్పించుకోవచ్చు. భూమిపై ఉన్న ఎలాంటి లోహాలను తాకకూడదు.
- పొలాల్లో ఆరుబయట ఉన్నప్పుడు చెట్ల కిందికి వెళ్లకూడదు. ఎత్తైన చెట్లు, స్తంభాలు పిడుగులను ఆకర్షిస్తాయి.

ప్రథమ చికిత్స ఇలా చేయాలి

పిడుగుపాటుతో అస్వస్థతకు గురైన వారిని వెంటనే గాలి, వెలుతురు తగిలే విశాలమైన ప్రాంతంలో ఉంచాలి.

- తడి దుస్తులు తొలగించి పొడి దుస్తులు వేయాలి.
- తిన్నగా పడుకోబెట్టి, రెండుకాళ్లు పైకి ఎత్తి ఉంచాలి.
- తలను ఒకవైపు తిప్పి పెట్టాలి.
- ఆసమయంలో నోటిద్వారా నీరు, ఇతర ఎలాంటి ఆహారాన్ని అందించకూడదు.
- వెంటనే అందుబాటులో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యసేవలు అందించాలి.



పిడుగులు వచ్చే సమయంలో మెరుపులు



పిడుగుపాటుకు నిడుగట్టు గ్రామంలో మృతి చెందిన పాడిగేదె (ఫైల్)

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మే, జూన్ నెలల్లో ఎక్కువగా పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు క్యూములో నింబస్ మేఘాల కారణంగా పిడుగులు పడే ప్రమాదం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. వర్షం వస్తున్నట్లు ముందే తెలుస్తుంది కాబట్టి వీలైనంత వరకు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా ఉంటే మంచిదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఏం చేయకూడదు?

- వర్షం కురిసేటప్పుడు చెట్ల కింద నిలబడరాదు.
- ఉరుములు,మెరుపులు వచ్చే సమయంలో రైతులు పొలాల్లో ఉండకూడదు.
- పెద్ద మెరుపు కనిపించిన తరువాత 30 నిమిషాల వరకు బయటకు వెళ్లకూడదు.
- ముఖ్యంగా ఆసమయంలో సెల్‌ఫోన్‌లు స్విచాఫ్ చేసుకోవాలి. లేదంటే రేడియేషన్ తరంగాలకు గురై ప్రమాదం ఉంది.
- వర్షం పడే సమయంలో విద్యుత్ తీగల కింద, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దగ్గరగా ఉండకూడదు.
- ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెప్పులు లేకుండా వెళ్లకూడదు.
- "గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో భయాందోళనకు గురయ్యే ఆస్కారం ఉంది. ధైర్యంగా ఉండాలి.

నీట్-2024 పరీక్షలో ర్యాంకులు



తల్లిదండ్రులతో సీహెచ్ వేదాంత్ సంతోష్



తల్లిదండ్రులతో సాహితి శివాని



పొట్నూరి సాయి కృష్ణ



గుల్ల పవిత్ర



పొట్నూరు మైఖేల్



దోకుల శరణ్య



ఒలిగంటి సందీప్ శామ్యూల్

విజయనగరం అర్బన్: వైద్యకళాశాలలో ప్రవేశాలకు సంబంధించి జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్-2024 ప్రవేశ పరీక్షలో జిల్లా వాసులు పలువురికి ర్యాంకులు లభించాయి. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన ఈ పరీక్షలో నెల్లిమర్ల పట్టణానికి చెందిన సీహెచ్.వేదాంత్ సంతోష్ 720 మార్కులకు గాను 700 మార్కులు తెచ్చుకుని జిల్లా స్థాయిలో మొదటి వరుసలో ఉన్నాడు. చీపురుపల్లికి చెందిన రైతు సాయి కృష్ణ 660/720 మార్కులు, విజయనగరం పట్టణంలోని తోటపాలెంకు చెందిన చింతపల్లి సాహితి శివాని 647/720 మార్కులు తెచ్చుకుని తర్వాత స్థానాల్లో ఉన్నారు. అలాగే పట్టణానికి చెందిన గుల్ల పవిత్ర 594/720 మార్కులు, పొట్నూరు మైఖేల్ 552/720 మార్కులు సాధించారు.

సత్తా చాటిన శరణ్య

సీతానగరం: మండలంలోని చినంకలాం గ్రామానికి చెందిన దోకుల శరణ్య నీట్ పరీక్షా ఫలితాల్లో 704వ ర్యాంక్ సాధించినట్లు ఆమె మేనమామ ఎం రామకృష్ణ తెలియజేశారు. ఇంటర్మీడియట్ బైపీసీలో సీబీఎస్సీ విద్యనభ్యసించిన శరణ్య వైద్య కళాశాలలో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో 2041 వ ర్యాంక్(మార్కులు 704)వ సాధించింది.

రాజాం విద్యార్థి ప్రతిభ

రాజాం సిటీ: రాజాం పట్టణానికి చెందిన ఒలిగంటి సందీప్‌శామ్యూల్ ఈ నెల 4న విడుదల చేసిన నీట్ ఫలితాల్లో చక్కని ప్రతిభ కనబరిచాడు. 720 మార్కులకుగాను 663 మార్కులతో ఆలిండియాలో 19152వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో 384వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి ర్యాంకు సాధించడంపట్ల తల్లిదండ్రులతోపాటు స్థానికులు అభినందించారు.

గ్యాస్ లీకై వంటసామగ్రి దగ్ధం

- తల్లీకొడుకులకు గాయాలు

సీతానగరం: మండలంలోని బూర్జ గ్రామానికి చెందిన మూడడ్ల తిరుపతిరావు ఇంట్లో బుధవారం వంట చేస్తున్న సమయంలో వంటగ్యాస్ వెలిగిస్తుండగా ఏర్పడిన మంటలు రేగడంతో గదిలో ఉన్న సామగ్రి తీస్తుండగా తల్లీకొడుకులు గాయాల పాలయ్యారు. గ్యాస్ లైకై వంటగదిలోఉన్న సామగ్రి మంటల్లో పడిపోవడం వల్ల వాటిని తీయడానికి వెళ్లిన తిరుపతిరావు భార్య పార్వతి, కుమారుడు రాఘవేంద్రరావు మంట కొనలు ఎగిసిపడడంతో పాక్షికంగా గాయాలపాలయ్యారు. గాయాలపాలైన తల్లీ కొడుకులను చికిత్స నిమిత్తం పెదంకలాం పీహెచ్‌సీకి కుటుంబసభ్యులు తరలించారు. సమాచారం మేరకు బొబ్బిలి అగ్నిమాపక వాహనం వచ్చి మంటలు అదుపులోకి తెచ్చింది. అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తినష్టంపై అంచనా వేసిన నివేదికను తహసీల్దార్ శ్రీనివాసరావుకు సమర్పించామని వీఆర్వో దామోదర నాయుడు తెలిపారు.



మంటలు రేగిన వంటగదిలో ఛిద్రమైన సామగ్రి

బొలెరో ఢీకొని వ్యక్తి మృతి

- మరొకరికి గాయాలు

దత్తిరాజేరు: మండలంలోని మరడాం వద్ద జాతీయ రహదారిపై బైక్‌పై స్నేహితులతో కలిసి వెళ్తున్న గొంతెన శ్రీనివాసరావు(24)ను బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ బూర్జవలస ఎస్సై లక్ష్మీప్రసన్నకుమార్ బుధవారం తెలిపారు. ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. కె.కొత్తవలస గ్రామానికి చెందిన స్నేహితుడు ఎస్.సముద్రం వైజాగ్‌లో నివాసం ఉంటున్నాడు. గ్రామానికి వచ్చిన సముద్రం, శ్రీనివాసరావు కలిసి బైక్‌పై విజయనగరం వెళ్తుండగా పెదమానాపురం నుంచి రామభద్రపురం వస్తున్న బొలెరో మరడాం వద్ద ఢీకొనడంతో శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున్న స్నేహితుడు సముద్రానికి బలమైన గాయాలు అవడంతో విజయనగరంలోని సర్వజన ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు సముద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆటో ఢీకొని మరొకరు

మండలంలోని జగన్నాథపురం వద్ద మంగళవారం రాత్రి బైక్‌పై వస్తున్న వ్యక్తిని ఆటో ఢీకొనడంతో తలకు దెబ్బ తగిలి మృతి చెందినట్లు ఎస్ బూర్జవలస ఎస్సై లక్ష్మీప్రసన్నకుమార్ తెలిపారు. మండలంలోని పి.లింగాలవలస గ్రామానికి చెందిన పరిగి సుబ్బారావు(48) షికారుగంజి కూడలి నుంచి స్వగ్రామం వస్తుండగా జగన్నాథపురం దుర్గమ్మ గుడి వద్దకు వచ్చేసరికి పి.లింగాలవలస నుంచి షికారుగంజి కూడలి వైపు వస్తున్న ఆటో ఢీకొనడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లీల, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



శ్రీనివాసరావు మృతదేహం



మృతుడు సుబ్బారావు (ఫైల్)

విద్యుత్ షాక్‌కు గురైన జేఎల్‌ఎం



భద్రగిరి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న జేఎల్‌ఎం ప్రవీణ్

గుమ్మలక్ష్మీపురం: విధి నిర్వహణలో విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభంపై ఉన్న జూనియర్ లైన్‌మన్ (జేఎల్‌ఎం) షాక్‌కు గురయ్యాడు. గుమ్మలక్ష్మీపురం మండలంలో బుధవారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. మండలంలోని తాడికొండ గ్రామంలో విద్యుత్ స్తంభంలో జంపర్ కట్ అవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గ్రామస్తుల నుంచి ఈ సమాచారం అందుకున్న తాడికొండ సచివాలయం జేఎల్‌ఎం ఎన్నికల విధులకు వెళ్లిన కారణంగా అందుబాటులో లేకపోవడంతో సమీపంలో గల లుంబేసు గ్రామ సచివాలయంలో జేఎల్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న పెద్దింటి ప్రవీణ్ వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే క్రమంలో స్తంభం పైకి ఎక్కి విద్యుత్ వైర్లను చుడుతుండగా షాక్ తగిలి వైర్లతో పాటు చుట్టుకుపోయాడు. దీంతో పక్కనే ఉన్న మరో జేఎల్‌ఎం వాసు చాకచక్యంగా వ్యవహరించి వైర్లను తప్పించడంతో ప్రవీణ్ కింద పడడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రవీణ్ కుడి చేతికి విద్యుత్ షాక్ వల్ల గాయాలవడంతో హుటాహుటిన భద్రగిరి సీహెచ్‌సీకి తీసుకురాగా వైద్య సేవలు అందించారు.

పింఛన్ కోసం పాట్లు



మామిడిపల్లిలో యూనియన్ బ్యాంక్ బయట నిరీక్షిస్తున్న పింఛన్ లబ్ధిదారులు

- బ్యాంక్ బయట నిరీక్షణ

సాలూరు రూరల్: ఇంతవరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటవ తేదీన తెల్లవారేసరికి పింఛన్ అందించే కార్యక్రమం ఆగిపోయింది. ఇప్పుడు పింఛన్ కోసం ఉదయం నుంచి బ్యాంక్‌ల వద్ద క్యూలో నిలబడాల్సి వస్తోంది. 5 రోజులు గడుస్తున్నప్పటికీ పింఛన్ కోసం బ్యాంక్‌ల బయట క్యూలో నిలబడుతున్న వృద్ధులను చూస్తున్న వారంతా వీరికి ఎన్ని కష్టాలు వచ్చాయో అని చర్చించుకుంటున్నారు. బుధవారం సాలూరు మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గల యూనియన్ బ్యాంక్ వద్ద పింఛన్ కోసం లబ్ధిదారులు ఎదురుచూశారు. ఈ విషయంలో జగనన్నను తలుచుకోవడం వారి మాటల్లో స్పష్టమైంది.

విద్యార్థులకు నీతికథలు

దెంకాడ:

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు లైబ్రేరియన్ వై.మహేష్ నీతి కథాలు చెప్పారు. నీతిని పాటించడం వల్ల కలిగే లాభాలను ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు.



విద్యార్థులకు నీతి కథలు చెబుతున్న లైబ్రేరియన్ వై.మహేష్

పర్యావరణ హితమే.. కావాలి మన అభిమతం

- పాఠశాలల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభం
- జిల్లాలో 299 స్కూళ్లలో విద్యార్థులకు వారం రోజులపాటు నిర్వహణ
- కార్యక్రమాల షెడ్యూల్ విడుదల
- ప్రతి ఒక్కరినీ చైతన్య పరచడమే లక్ష్యం

విజయనగరం అర్బన్:

పర్యావరణంపైనే మానవ మనుగడ ఆధారపడి ఉంది. దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. ఓ వైపు ప్లాస్టిక్ వ్యర్థాల వ్యాప్తి, మరో వైపు చెట్లను నరకడం, ఏసీల విపరీత వాడకంతో వాతావరణ కాలుష్యం రెట్టింపు అవుతోంది. విపత్తులు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ తమ పరిధిలో పుడమితల్లిని కాపాడుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందంటూ ప్రపంచ వ్యాప్త ఉద్యమం ఊపందుకుంది. ఏటా జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అనుబంధంగా ఇంటర్ ప్యానల్ ఇన్ క్లైమేట్ ఛేంజ్ (ఐపీసీసీ) పర్యావరణ పరిరక్షణకు సడుంబిగించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించింది. అందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు పొల్యూషన్ బోర్డు, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఈ నెల 5 నుంచి 19 వరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది.



రాచకిండాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ర్యాలీని ప్రారంభిస్తున్న డీఈఓ ఎన్.ప్రేమకుమార్

తేదీల వారీగా అవగాహన కార్యక్రమాలు ఇలా...

- తొలిరోజు బుధవారం ప్లాస్టిక్‌ను పరిహరించే కార్యక్రమాలను నిర్వహించారు. పర్యావరణ అనుకూల వస్తువులను వాడడం, ప్లాస్టిక్ వస్తువుల సంఖ్య నోట్ చేయడం, జనపనార వస్తువుల వాడకం, పర్యావరణ అనుకూల అలవాట్లను పెంపొందించడం వంటి అవగాహన కార్యక్రమాలను విద్యార్థులతో చేపట్టారు.
- 12న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఆధ్వర్యంలో పాఠశాలల్లో నీటి లీకేజీని అరికట్టడం, పైపుల లీకేజీని తనిఖీ చేయడం, నీటి స్వచ్ఛత పరీక్షల నిర్వహణ, నీటి సంరక్షణ ర్యాలీ, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- 13న విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎనర్జీ సేవింగ్ యాక్టివిటీస్, ఎనర్జీటీమ్, ఎకోక్లబ్ ఎనర్జీ టీమ్‌తో డ్యూటీ రోస్టర్, నాలెడ్జ్ బిల్డింగ్ సెషన్లు, బ్యానర్లు, ఇతర విజువల్ మెటీరియల్ క్రియేట్ చేయడం, డిస్‌ప్లే బోర్డులు పోస్టు చేయడం వంటి కార్యక్రమాలు చేపడతారు.
- 14న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శుభ్రత, వ్యర్థాలను వేరు చేయడం, తరగతి గదుల్లో రెండు బిన్ వ్యవస్థలు, శానిటరీ వ్యర్థాలు, కంపోస్ట్ పిట్లు, వస్త్రాలు, బొమ్మలు వంటి వివరాల డ్రైవ్‌లు నిర్వహించడం, కమ్యూనిటీ సభ్యులతో ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించడం (కంపోస్ట్ పిట్ల సంఖ్య సేంద్రియ వ్యర్థాలను వేరుచేయడం) వంటి కార్యక్రమాలను చేపడతారు.
- 15న పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో వ్యర్థాలను సేకరించడం, భూమిపై ఈ వ్యర్థాల ప్రభావంపై పిల్లలతో చర్చించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- 18న స్థిరమైన ఆహారం వ్యవస్థలో భాగంగా కిచెన్ గార్డెన్‌లను అభివృద్ధి చేయడం, వ్యర్థాలతో పర్యావరణ అనుకూల ఎరువుల తయారీ, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.
- 19న ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేయడంలో భాగంగా నేచర్ వాక్, ప్లాంటేషన్ డ్రైవ్, పర్యావరణ శాస్త్రం, చరిత్ర, భౌగోళిక ఆచారాలు, సంప్రదాయాలను పరిశీలించేందుకు సమీప గ్రామాలకు అన్వేషణ, సందర్శనలు వంటి కార్యక్రమాలను చేపడతారు.